సాక్షి 22-12-16

క్యూ ఆర్ కోడ్‌తో సర్టిఫికెట్ల ఒరిజినాల్టీ నిర్ధారణ

సామర్లకోట: 'క్యూఆర్' కోడ్ ద్వారా జనన, మరణాల ఒరిజినల్ సర్టిఫికెట్లను గుర్తించడమే కాకుండా ఎప్పుడు కావలసినా సర్టిఫికెట్లను తీసుకునే అవకాశం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రేషన్ నుంచి సర్టిఫైడ్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్)లోనికి మార్పు జరిగిందన్నారు. మున్సిపాలిటీతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లలోను, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో జనన, మరణాలు జరిగిన సమయంలో అక్కడ నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో జరిగిన జనన, మరణాలకు సంబంధించి మున్సిపల్ అధికారులు విచారణ జరుపుతారన్నారు. ప్రతీ రోజు నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో ఉంచుతారని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఒకే విధానం అమలులో ఉంటుందన్నారు. సీఆర్ఎస్‌లో నమోదు అయిన వెంటనే ఢిల్లీకి సమాచారం వెళుతుందని తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో జననాలు జరిగిన వెంటనే సర్టిఫికెట్లు అక్కడే తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ సర్టిఫికెటుపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కానింగ్ చేయడం ద్వారా సర్టిఫికెటు ఒరిజినలా లేదా నకిలీదా అని గుర్తించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫోన్, కంప్యూటర్లలో ప్లేస్ స్టోరు నుంచి క్యూఆర్ స్కాన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.ఒకసారి క్యూఆర్‌ను స్కానింగ్ చేసుకోవడం ద్వారా సర్టిఫికేట్లను స్మార్ట్ ఫోనులోను, కంప్యూటర్‌లోను భద్రపర్చుకొని ఎప్పుడు కావలిస్తే అప్పుడు ప్రింట్లు తీసుకొనవచ్చన్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొవడం ద్వారా ఎక్కడి నుంచి అయినా సర్టిఫికేటు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. సీఆర్ఎస్‌లో నమోదు చేయించుకున్న తరువాతక్యూ ఆర్ యాప్ ద్వారా సర్టిఫికేటు పొందే అవకాశం ఉంటుందన్నారు.



జనన, మరణాల సర్టిఫికెట్ల నమూనాలను చూపుతున్న కమిషనర్



విలేకర్లకు వివరాలు తెలియజేస్తున్న కమిషనర్

సామర్లకోట : బహిరంగ మలవిసర్జన లేని మున్సిపాలిటీగా సామర్ల కోట ఎంపికై నట్టు మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండేలా చేశామన్నారు. అదే విధంగా మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి స్థలాలు లేని వారి కోసం సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహిరంగ మలవిస ర్జన చేయడం నేరమని తెలియజేశామన్నారు. దాంతో 30 వార్డులకు చెందిన కౌన్సిలరు ఓటీఎం మున్సిపాలిటీకి సహకరించారని తెలిపారు. కౌన్సిలర్ల సహకారంతో బహిరంగ మలవిసర్జన లేని మున్సిపాలిటీగా సర్టిఫికెట్ వచ్చిందని చెప్పారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలు సామర్ల కోటలో పర్యటించి సామూహిక మరుగుదొడ్లను, వ్యక్తిగత మరుగుదొ డ్లను పరిశీలించాయన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఒకే విధమైన రంగులు వేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. పాఠశాలల్లో మరమ్మ తులు పూర్తి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, కురు కూరి సోమేశ్వరరావు, మేనేజరు నశ్రీన్ బేగమ్ పాల్గొన్నారు.

శుక్రవారం 16-12-16



సమావేశంలో వ- మాతున్న మున్సిపల్ కమిషనర్

డిజిటల్ ఇండియా సాధించేందుకు యువత కృషి చేయాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: యువత నల్లధనాన్ని అరిక ట్టేందుకు ముందుకు వచ్చి ప్రధానమంత్రి తలపెట్టిన డిజి టల్ ఇండియా సాధించేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేటీ.సుధాకర్, తహసీల్దారు శివకుమార్ అన్నారు. శనివారం సామర్లకోట పట్టణంలోని యువతకు, వ్యాపారులకు నగదురహిత లావాదేవీలు, ఆన్‌లైన్ నగదు బదిలీ, ఎన్‌బీఐ బడ్డీ వంటి వాటిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శారద, ఎన్‌బీఐ చీఫ్ మేనేజరు శ్రీనివాస్, వివిధ కంపెనీల ప్రతిని ధులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు హాజరై మాట్లాడారు. నగదు రహిత లావాదేవీలు యువత ద్వారా సాధ్యం అవు తాయని అన్నారు. కార్యక్రమంలో పట్టణంలో అన్ని కళాశా లలకు చెందిన విద్యార్థులు, యాజమాన్యాలు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన



మాట్లాడుతున్న సుధాకర్

సామర్లకోట: ఆర్థిక లావాదేవీలన్నీ నగదు రహిత బదిలీల ద్వారానే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కెటి సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం 20,21 వార్డులలో నగదు రహిత బదిలీలకు సంబంధించి మున్సిపాల్టీ మెప్మా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డ్వాక్రా మహిళలనుద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లలో బడ్డీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని నగదు రహిత లావాదేవీలు చేపట్టాలన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డులు పొందే అంశంపై కమిషనర్ వివరించారు. సాయంత్రం బసివిరెడ్డిసత్ర ఆవరణలో స్టేషన్ సెంటర్ వ్యాపారులకు నగదు రహిత లావాదేవీలపై మెప్మా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.యాప్ డౌన్‌లోడ్ విషయమై వ్యాపారులు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమాలలో కౌన్సిలర్లు దాపల అపరంజి, మారనాల లక్ష్మీ, హోటళ్లు, పండ్ల వ్యాపారులు, కిరాణా వ్యాపారులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తోపుడుబండ్ల వ్యాపారి అత్తిలి రమణబాబు నుంచి బడ్డీ యాప్‌తో రేగుపండ్లను సుధాకర్ తొలి కొనుగోలు చేశారు.

మండలంలో నగదు రహిత లావాదేవీల అవగాహన సదస్సు

సామర్లకోట మండలం హుస్సేన్‌పురం, నవర గ్రామాలలో నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన సదస్సులు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం నిర్వహించారు. హుస్సేన్‌పురంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ సీహెచ్ జగ్గారావు నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఏర్పరిచారు. నవరలో ఏర్పాటు చేసిన రూరల్ ఐకెపి సదస్సులో తహసీల్దార్ ఎల్ శివకుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం వేద కుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ నాయుడు, టీడీపీ నాయకులు చల్లాబుజ్జి, తలారి పోతురాజు, చల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

...యోగించుకోవాలి

సూర్యాపేట :

చిరు వ్యాపారులు స్టేట్ బ్యాంకు ప్రవేశపెట్టిన బడ్డీ యాప్‌ను ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ పిలుపు నిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక బసివిరెడ్డి సత్రంలో స్టేషన్ సెంటర్‌లోని చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ప్రతీ వ్యాపారస్తుడు స్మార్ట్ ఫోనును ఉపయోగించి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఒక గంట సమయం వెచ్చించి ప్రాక్టీసు చేయడం ద్వారా ఎంతో సులభంగా నగదు లావాదేవీలు నిర్వహించవచ్చునన్నారు.అలాగే చిరు వ్యాపారులు సులభతరంగా లావాదేవీలు నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈయన స్థానిక స్టేషన్ సెంటర్‌లో పండ్ల వ్యాపారుల వద్ద ఉన్న సెల్ ఫోన్ యాప్ ద్వారా పండ్లు కొనుగోలు చేసి ప్రజలల్లో అవగాహన కల్పించారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి

నగదు కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్

మున్సిపల్ కమిషనర్ సుధాకర్



చిరు వ్యాపారస్తుల సమావేశంలో కమిషనర్

పిలుపు నిచ్చారు. స్థానిక చిన్నవీధిలో 20, 21 వార్డులకు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బుర్రకథ ఎంతగానో ఆకట్టుకుంది. కౌన్సిలర్లు మర్నాల లక్ష్మి, దాపల అపరంజి, మున్సిపల్ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలో నవర గ్రామంలో తహసీల్దార్ ఎల్. శివకుమార్ అధ్యక్షతన నగదు రహిత లావాదేవీపై అవగాహన కల్పించారు. సర్పంచ్ నీద్ల సత్యవతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నగదు రహితంపై అవగాహన అవసరం

ఉలిమేశ్వరం (పెద్దాపురం): నగదు రహిత లావాదేవీలపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని పెద్దాపురం తహసీల్దార్ గోగుల వరహాలయ్య అన్నారు. మండలంలోని ఉలిమేశ్వరంలో నగదు రహిత చెల్లింపులపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరహాలయ్య మాట్లాడుతూ ఆర్‌బీఐ పెద్ద నోట్ల రద్దు కారణంగా ఏర్పడిన నగదు కొరతను అధిగమించేందుకు స్మార్ట్ ఫోన్లు, రూపేకార్డులు, స్వైపింగ్ మెషీన్ల ద్వారా నగదు రహిత చెల్లింపులు ప్రారంభించాలన్నారు. అనంతరం మహిళలకు నగదు రహిత సేవలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ దాసు శివబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.